లింగమయ్య దశదినకర్మలో చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అభిమన్యు రెడ్డి హాజరు



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామంలో తాళ్లగడ్డ లింగమయ్య దశదిన కర్మలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మరియు బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోజెడ్పిటిసి మోహన్, యువసేన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నమస్తే తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

స్నేహితుని కుటుంబానికి చేయూత



గండీడ్ :ఆపదలో ఉన్న చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు ఆదివారం గండీడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1998- 1999 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న మిత్రులందరు కలిసి తమతో పాటు చదువుకున్న పులికొండయ్య భార్య అనారోగ్యంతో మృతి చెందారు. స్నేహితుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న తోటిమిత్రులు స్నేహితుని కుటుంబానికి ఒక లక్ష 65 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితుడు పులి కొండయ్య కోరిక మేరకు ముగ్గురు పిల్లల భవిష్యత్తు కోసం ఎల్ఐసి లో పిక్స్ డిపాజిట్ చేసి వారికి బాండ్ పేపర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలేల వెంకన్న గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్తయ్య గౌడ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఎదురుగాలి

- రగిలిపోతున్న నిరుద్యోగులు
- నిర్వాసితులలో తీవ్ర వ్యతిరేకత
- మహిళలు ముస్లింలలోనూ ప్రతికూలం
- ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ప్రజల చూపు
- ప్రజల నాడిని కనిపెడితే ప్రతిపక్షాలకు గెలుపు సునాయాసం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికార బీఆర్ఎస్‌కు ఎదురుగాలి వీస్తోంది. అనేక రంగాలలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుంది. మహిళలు విద్యార్థులు యువత అధికార పార్టీ పట్ల రగిలిపోతున్నారు. వివిధ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన వారు ధరణి వల్ల నష్టపోయిన వారు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులు ఫీజు రియంబర్స్‌మెంట్ లేక విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ఇక మహిళలు వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ఎదురుచూస్తున్నారు.

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బి ఆర్ ఎస్ రెండుసార్లు అధికారం చేపట్టింది. మూడోసారి హ్యాట్రిక్ సాధించాలని చూస్తోంది. అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిఆర్ ఎస్ కు ఈసారి ఎదురుగాలి తప్పడం లేదు. ఐదు జిల్లాలకు సాగు తాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణంలో భాగంగా వేలాది ఎకరాల సాగు భూములు కోల్పోయిన రైతులు ఉన్నారు. 30 గ్రామాలు ముంపు లక్ష మందికి పైగా నిర్వాసితులయ్యారు. నార్లాపూర్ రిజర్వాయర్ కింద ఏదుల వట్టెం కరువేనా ఉదండాపూర్ పరిధిలో వేలాదిమంది రైతులు ప్రభుత్వ అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ప్రాజెక్టులో భూములు పోయిన వారికి ఇంటికో ఉద్యోగం ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. హామీలలో ఏ ఒక్కటి నెరవేరలేదు. వీరంతా ఆగ్రహంగా ఉన్నారు. రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు ఇస్తారని ఆశపడ్డారు. ఉన్నత చదువులు చదివి నోటిఫికేషన్ల కోసం ఎదురుచూశారు. 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ చేయలేదు. 62 ప్రభుత్వ శాఖల పరిధిలో లక్ష ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. పరిశ్రమలు ఏర్పాటు చేసి మరో లక్ష మందికి ఉపాధి కల్పించే అవకాశాలున్నాయి. ఉమ్మడి జిల్లాను పారిశ్రామిక కారిడారుగా ఏర్పాటు చేసి ఉపాధి కేంద్రంగా విలసిల్లే విధంగా చేస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలింది. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న మహిళలు అనేకమంది ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఆశాలు, అంగన్వాడీలు మధ్యాహ్న భోజన కార్మికుల ఐకెపి వంటి సంస్థల్లో పనిచేస్తున్న వారు మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులలో అనేకమంది మహిళలున్నారు. వీరంతా ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు చెందిన వారే. కనీస వేతనం 26 వేలు చెల్లించాలని వీరు గత కొంతకాలంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. వేతనాల పెంపుపై ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల వీరంతా ఆగ్రహంతో ఉన్నారు. దళిత బంధు బీసీ బంధు, మైనార్టీ గిరిజన బంధు వంటివి ప్రకటనలకే పరిమితమయ్యాయని పలువురు తెలిపారు.

ధరణి వల్ల బేజారు

భూ వ్యవహారాలలో నూతనంగా ధరణి ప్రవేశపెట్టారు. దీనివల్ల రైతులు ప్లాట్ల కోసం భూమిని కొనుగోలు చేసిన వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ప్లాట్లు కోసం ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి ధరణి వల్ల క్రమబద్ధీకరణ కావడం లేదు. శ్మశాన వాటికలు రైతు వేదికలు డంపింగ్ యార్డుల పేరుతో పేదల దగ్గర ఉన్న భూములను గుంజుకుంటున్నారు. సాగు భూముల విషయంలో మరీ దారుణంగా వ్యవహరిస్తున్నారు. 20 ఎకరాల భూమి గతంలో పట్టా ఉంటే ధరణి వచ్చిన తర్వాత రెండు గంటలే పట్టాచూయిస్తున్నారు. మిగతావి పట్టా చేయడానికి ధరణిలో ఎటువంటి ఆప్షన్లు లేవు. పేరు మారాలన్నా ఆదనపు భూమిని రికార్డు చేయాలన్న ఆప్షన్లు లేక రైతులు అధికారులు తలలు అధికారులు పట్టుకుంటున్నారు. అందుకే ప్రత్యామ్నయం కొసమ్ ప్రజలు చూస్తున్నారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన వరు ప్రభుత్వ విధానాల పట్ల ఆగ్రహంతో ఉన్నారు. అందుకే ఈసారి అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీల వైపు ఎదురుచూస్తున్నారు. రాజకీయాలు గ్రూపు తగాదాలు ప్రతిపక్షాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటువంటి గ్రూపులు లేకుండా సమన్వయంతో ఎన్నికల్లోకి వెళితే విజయం సులభం అవుతుంది. ఒక్కో నియోజకవర్గంలో ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. ప్రజాభిష్టం కలిగిన వ్యక్తులను పోటీలో ఉంచి సమన్వయంతో పని చేస్తే అధికార పార్టీకి కళ్లెం వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మహబూబ్ నగర్ యువతకు నాణ్యమైన విదేశీ విద్య : మంత్రి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణంలో యువతకు నాణ్యమైన విదేశీ విద్య అందించేందుకు కృషి చేస్తామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో అమెరికా, కెనడా, యూకే, ఆస్ట్రేలియా లాంటి దేశాలలోనీ యూనివర్సిటీలలో ఉన్నత విద్య తో పాటు స్కాలర్ షిప్, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిల్ నిర్వాహనకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. యువత విదేశాలలో విద్యను అభ్యసించడం కోసం శాంత నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేస్తామన్నారు. విదేశాలలో మహబూబ్నగర్ కు చెందిన విద్యార్థులు విదేశీ విద్యను స్కాలర్షిప్ తో పాటు మెరుగైన విద్యను అభ్యసించడం కోసం నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ ఫెయిర్ నిర్వహించిన నిర్వాహకులను మంత్రి అభినందించారు. మహబూబ్‌నగర్లో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ను ప్రతి సంవత్సరం నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. మహబూబ్నగర్ లోనీ యువత కు విదేశాలలో చదువుకునే విధంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అవగాహన కార్యక్రమాలను శ్రీమతి శాంత నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహిస్తామన్నారు. మహబూబ్నగర్ కు అంతర్జాతీయ స్థాయి కంపెనీలు తరలి వస్తున్నాయన్నారు అమరరాజా కంపెనీ సుమారు పదివేల మందికి ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించబోతుందన్నారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో మహబూబ్నగర్లో ఆధునిక సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాల ను ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామన్నారు మహబూబ్నగర్ను హైదరాబాద్ నగరానికి సమకాలికంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు మహబూబ్నగర్ యువత ఇక్కడే ఉండి ఉద్యోగాలు చేసుకునేలా కంపెనీలను మహబూబ్నగర్లో పెట్టేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. మహబూబ్నగర్లో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనడానికి వివిధ దేశాల నుండి వచ్చిన యూనివర్సిటీల ప్రతినిధులను, నిర్వాహకులను మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వాహకులు వంశీ వినయ్ అంకిత్ జైన్, వివిధ దేశాలకు చెందిన యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో కార్యకర్తలు పనిచేస్తే లక్ష మెజార్టీతో గెలుస్తాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మిడ్జిల్

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతిధులు సమిష్టి కృషితో పనిచేస్తే జడ్చర్లలో లక్ష మెజార్టీ పైగా విజయం సాధిస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వాడియాల స్టేజి దగ్గర స్టార్ హార్డ్వేర్ షాపును ఎంపీపీ సుదర్శన్ తో కలిసి ప్రారంభం చేశారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని దేశంలో బి ఆర్ ఎస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. దేశంలో ఎక్కడి లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఎలాంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ క దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకం ప్రతి ఇంటికి అందిందని ప్రభుత్వ పథకాలే మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ పదవి బాధ్యతలు చేపడుతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వాడియాల గ్రామంలో నవరాత్రి ఉత్సవంలో భాగంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, బాలు, శ్యామ్ సుందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పాండు, మాజీ జెడ్పిటిసి భీమయ్య గౌడ్, శ్రీనివాసులు, మంగలి నరసింహ యాదయ్య వెంకటయ్య సుకుమార్ బంగారు , అశ్వక్, భీమ్ రాజు బంగారు, వెంకటయ్య, ప్రమోదు, రవికుమార్, పాడియాల గ్రామస్తులు దుర్గ మాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు కార్మికుల మేనిఫెస్టోను చేర్చాలి

- రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాజకీయ పార్టీలు అన్ని కార్మికుల సమస్యలు మేనిఫెస్టోలో చేర్చాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి , సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికలు కార్మికుల మేనిఫెస్టో అనే అంశం పైన సిఐటియు జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై వారు ప్రసంగిస్తూ రాజకీయ పార్టీలు గతంలో అధికారంలో ఉన్నవి. ప్రస్తుతం అధికారంలోకి వస్తామని చెప్పేవి ఇతర పక్షాలన్నీ వారి వారి మేనిఫెస్టోలో కార్మికుల సమస్యలు చేర్చాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు, పెన్షన్, పిఎఫ్ ,ఈఎస్ఐ , ఉద్యోగ భద్రత, పర్మనెంట్, పని గంటలు తదితర అంశాలు వారి మేనిఫెస్టోలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో షాపులు ,మాల్స్ చిన్న, మధ్యతరహా పరిశ్రమల లో పని చేస్తున్న 73 షెడ్యూల్ పరిశ్రమలకు కిందకు వచ్చే వారి జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు ఏపీలో ఇస్తున్న మాదిరిగా నెలకు పదివేల రూపాయలు అందించాలని ట్రాన్స్పోర్ట్ రంగంలో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్ లో పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో పిల్లలకు వంటలు వండి పెట్టే మధ్యాహ్నం భోజన కార్మికులకు 15వేల రూపాయలు కనీస వేతనాలు అమలుపరచలాని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు, వరదగాలన్న మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నుండి ప్రభుత్వం తీసుకున్న 1300 కోట్లు బోర్డులో జమచేసి భవనిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ లో కాంట్రాక్టు క్యాజువల్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి విజయవర్ధన్ రాజు, శేఖర్ మాట్లాడుతూ వైద్యరంగంలోని పోస్టులను భర్తీ చేసి 104 కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు .సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులతో శ్రమ దోపిడీ చేస్తున్నారని పోలేపల్లి షెడ్యూల్లో యాజమాన్యాల నిర్లక్ష్య ఫలితంగా అనేకమంది ప్రమాదాలకు గురై చనిపోతున్నారని, కాలుష్య కారకమైన పరిశ్రమలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా నాయకులు మున్నా, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు మాట్లాడుతూ ఆర్టీసీలో పని భారం వేదింపుల వల్ల కార్మికులు తీవ్ర మానసిక వేదన గురవుతున్నారని వేధింపులు ఆపి పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ నాయకులు భాగి కృష్ణయ్య, మధ్యాహ్నం భోజనం వంట కార్మికుల సంఘం జిల్లా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్మికుల మేనిఫెస్టో తీర్మాలనలను ఆమోదించి నారు. 26వ తారీకు అన్ని పార్టీల జిల్లా అధ్యక్షులకు అందజేయాలని తీర్మానించారు

మా నాయకుడిపై మాట్లాడితే సహించేది లేదు: ఎంపీపీ



నవతెలంగాణ హన్వాడ

మహబూబ్నగర్ నియోజకవర్గాన్ని గత పదేళ్లుగా అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన మా నాయకుడు శ్రీనివాస్ గౌడ్ పై అనుచితమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఎంపీపీ బాలరాజ్ టిఆర్ఎస్ నాయకులు కొండ లక్ష్మయ్య రమణ రెడ్డి కృష్ణయ్య గౌడ్ హెచ్చరించారు ఆదివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలో సభ ఏర్పాటు చేశారని అందులో కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీల పథకం గూర్చి మాట్లాడిన వ్యక్తి టిఆర్ఎస్ పార్టీ నాయకుడని చెప్పడం అని అన్నారు కాంగ్రెస్ నాయకుడు ఏన్నం శ్రీనివాస్ రెడ్డి మా నాయకుడు పై మాట్లాడడం సరైనది కాదని అన్నారు నీవు ఏ పార్టీ వ్యక్తి ఓ సారి చూసుకోవాలని అన్నారు గతంలో ఎమ్మెల్యేగా గెలిచి నీవు చేసిన అభివృద్ధి ఏందో ఒకసారి చూసుకోవాలని అన్నారు ఓడిపోతే పదేళ్ల కార్యకర్తలకు అందుబాటులో లేని వ్యక్తివి ఈరోజు పాలమూరు అభివృద్ధి గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు నీవు వచ్చింది ప్యాకేజీల కోసమని ఆ పని చూసుకొని వెళ్ళిపోవాలని మాజీ జెడ్పిటిసి నరేందర్ అన్నారు కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ప్రజలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి నెలకొంది అని అన్నారు టిఆర్ఎస్ కార్యకర్తలు తెలుసుకుంటే మండలంలో కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వమని హెచ్చరించారు సొంత పార్టీ కార్యకర్తల పై కేసు నమోదు అయితే 20000 డిమాండ్ చేసిన వినోద్ కుమార్ హన్వాడలో మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సత్యం మాజీ సర్పంచ్ శ్రీనివాసులు కో ఆప్షన్ నెంబర్ మన్నాన్ రాఘవులు చెన్నయ్య శివకుమార్ పలువురు పాల్గొన్నారు

ఇథనాల్ కంపెనీ రద్దు చెయాలి

మహబూబ్ నగర్ : ఇంధనాలు కంపెనీ రద్దు చేయాలని శాంతి యుతంగా గత రెండు సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రజలపై నారాయణపేట డిఎస్పి ఆధ్వర్యంలో ప్రజలపై లాఠీచార్జ్ చేయడాని తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య)తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ ఒక ప్రకటనలో ఖండించారు. నారాయణపేట జిల్లా, మరికల్ మండలం, చిత్తనూర్ దగ్గర ఏర్పాటు చేసిన ఇథనాల్ కంపెనీ విష రసాయనాలను ట్యాంకర్ల ద్వారా చిత్తనూరు, ఎక్లస్పూర్, జిన్నారం, కన్మనూర్, ఉందేకోడు తదితర గ్రామాల రోడ్లపై వెదజల్లడాని నిరసిస్తూ, ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని మరికల్ - ఆత్మకూరు హైవే పై శాంతియుతంగా నిన్న రాత్రి నుండి నిరసన తెలుపు తున్న ప్రజలపై ఈరోజు నారాయణ పేట డిఎస్పి ఆధ్వర్యంలో ప్రజలను రెచ్చగొట్టి వారిపై లాఠీచార్జ్ చేయడంతో చాల మంది ప్రజలకు రక్త గాయాలు అయ్యి అనేకమంది దెబ్బలు గురై సీరియస్ స్థితులు ఉండడానికి కారణమైన బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరిశ్రమ తెచ్చింది నేనే అది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పి అనేక సందర్భంలో మాట్లాడినట్లు ఆయన గుర్తు చేశారు. ఆ పరిశ్రమ వల్ల కాలుష్యం పెరిగి చేపలు, పక్షులు,జంతువులు, వన్య మృగాలు మరణిస్తున్నట్టు రోజు ప్రజలు ఆరోపిస్తున్న ఎమ్మెల్యే కానీ స్థానిక ప్రభుత్వాధికారులు గాని స్పందించకపోవడం శోచనీయమన్నారు. గత రెండు రోజులుగా పరిశ్రమ వ్యర్థాలను మరికల్ ఆత్మకూరు రహదారిపై వెద జల్లుతూ ట్యాంకర్లు వెళుంటే ప్రజలు పట్టుకున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ నిమ్మకు నీరు ఎత్తి నట్టు వ్యవహరించడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. పోలీసులు చేసిన లాఠి చార్జి పై సమగ్ర విచారణ జరిపి బాద్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆడపిల్లల జీవిత గాధను తెలిపేదే బతుకమ్మ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఈ సమాజంలో ఆడపిల్లల జీవిత గాధలను తెలిపేందుకు బతుకమ్మ ఎంతో ఉపయోగపడుతుందని సిబిటియు రాష్ట్ర నాయకులు కే. గోపాల్ అన్నారు. ఆదివారం ఆడపిల్లల జీవిత ఘాతను తెలిపేదే బతుకమ్మ తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని షా షాబు గుట్ట కమ్యూనిటీ హాల్ దగ్గర బతుకమ్మ సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా టౌన్ కార్యదర్శి వి.పద్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ్ు మాట్లాడుతూ ఆడపిల్లను బతుకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే అంశంపై మాట్లాడారు. ఆడపిల్ల పుట్టకముందే అడుగడుగునా ఆంక్షలు పెడుతూ సమాజం అణచివేస్తుందన్నారు. ఇకనుంచి ఆడా మగా అనే తేడా లేకుండా సమానంగా చూసే విధానం ఏర్పరచుకోవాలన్నారు.టి.పి.ఎస్ కే జిల్లా కన్వీనర్ వి.కురుమూర్తి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనతో కూడుకున్నదని తెలిపారు. సమాజంలో స్త్రీల పట్ల వివక్షతను రూపుమాపాలని ఆడపిల్లలను మగ పిల్లలతో సమానంగా పెంచాలని సమాజంలో స్త్రీల పట్ల వివక్షత చూపించకుండా కుటుంబంలోని సభ్యులందరికీ సమానంగా చూడాలని కోరారు. ఆడపిల్లలను సమానంగా చూడడంతో పాటు మగ పిల్లలను కూడా జాగ్రత్తగా పెంచాలని అన్నారు. అనంతరము బతుకమ్మ పాటలతో ఆటలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌసియా బేగం,లక్ష్మి, కళ,మన్నెమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : మండల కేంద్రంతో పాటు వాడియాల, బోయిన్పల్లి మల్లాపూర్ కొత్తూరు వేముల ఉన్నాను రాణి పేట దోనూర్ వల్లపు రావు పల్లి కంచనపల్లి తదితర గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఊరేగించారు. అనంతరం ఆయా గ్రామాల చెరువులలో బతుకమ్మను వదిలారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి శశిరేఖ బాలు, మాజీ జెడ్పిటిసి హైమావతి బాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మంగమ్మ శ్రీనివాసులు, రాధిక వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి, జంగారెడ్డి, రాధిక ప్రతాపరెడ్డి, జంగయ్య, నిరంజన్ మధు కుమార్ రెడ్డి ,ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్ , నర్సింలు, పార్టీల నాయకులు మహిళా సంఘ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి పండగ దసరా

- చెట్టు శక్తిని నిరూపించే పండగ
- విజయాలకు చిహ్నం

మిగతా పండగల మాటెలా ఉన్నా.. దసరా పండగ ప్రకృతితో మనల్ని మమేకం చేస్తుంది. మూలాల్లోకి వెళ్లేలా చేస్తుంది. ఎంతో సాత్వికంగా ఉండే మహిళలే విశ్వమంతటికీ మూలమైన మహాశక్తి అంటూ చాటిచెబుతుంది. మహిళల ప్రాధాన్యతకు అద్దం పడుతుంది



నవ తెలంగాణ- మహబూబ్ నాగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రకృతి పండుగ అంటే మనకు గుర్తుచేది దసరా. దసరా పండుగకు ప్రకృతికి అనేక సంబంధాలు ఉన్నాయి. ప్రకృతి నేపథ్యంతో సాగే జీవనయానం మన కండ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది ఈ పండుగ రోజు. ఆధ్యాత్మిక కథలు ఎన్ని ఉన్నప్పటికీ శాస్త్రీయ దృక్పథంతో పరిశీలిస్తే మానవ వూహకు ఆయన ఆలోచన విధానాలకు అద్దం పడుతుంది. ప్రధానంగా ఊరు ఊరే కదిలి జమ్మి చెట్టుకు వెళ్లి అక్కడ ప్రకృతికి పూజలు నిర్వహించే సంస్కృతి ఇక్కడ ఉంది. దీనిని బట్టి మనకు ప్రకృతితో ఈ పనులకు ఉన్న సంబంధాన్ని తెలియజేస్తుంది.

దసరా అంటే ప్రకృతికి ప్రణామం.. మాతృమూర్తికి వందనం.. మనిషి మూలాలకు ప్రయాణం..పిల్లలు బాగా సందడి చేస్తూ సంబరపడే పండగ దసరా. ఒకప్పుడు తమ బడుల్లో చదివే పిల్లలను వెంటబెట్టుకుని గ్రామంలో ఇంటింటికీ వెళ్లేవారు. పిల్లలు కొత్తబట్టలు వేసుకుని, చేతుల్లో విల్లంబులు పట్టుకుని వచ్చేవారు. ఈ విలును గిలక అంటారు. వీటిని సంధించి వదిలితే, ఎదుటి వారిమీద పూలూ ఆకులు పడేవి. పిల్లలు అలా ఊరంతా తిరుగుతూ 'జయీభవ జయవిజయీభవ దిగ్విజయీభవ' అంటూ దసరా పాటలు, పద్యాలు పాడేవారు. వీటినే దసరా పద్యాలు, పాటలు అనేవారు.

దసరా పండుగ రోజు శపథం

సహజంగా విజయదశమి అంటేనే విజయాలకు చిహ్నంగా భావిస్తారు. పంచ పాండవులు జమ్మి చెట్టుపై ఉంచిన ఆయుధాలను ఈరోజే చేతుల్లోకి తీసుకొని యుద్ధం చేసి విజయం సాధిస్తారని కథలు ఉన్నాయి. కథలు ఎలా ఉన్నా విజయ సోపానాలకు చిహ్నంగా ఈ పండుగను జరుపుకోవడం విశేషం. ఇదే రోజు తమ కలలను సాకారం చేసుకోవడానికి ప్రయత్నం మొదలుపెడతారు. డబ్బులు కలిగిన వారు పెద్ద పరిశ్రమలకు శంకుస్థాపనలు చేయిస్తారు. ముఖ్యంగా ఫైనాన్స్ లు వ్యాపార కార్యక్రమాలు విద్యాలయాలు ఇలా అనేక శుభ కార్యక్రమాలకు శంకుస్థాపనలు భూమి పూజలు చేపడుతారు. వాహనాల కొనుగోలు ఇండ్ల నిర్మాణానికి పనులు మొదలు పెడతారు. దసరా రోజు మొదలుపెట్టిన కార్యక్రమం వచ్చే దసరా నాటికల్లా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు కదలుతారు. అనేక కార్యక్రమాలను మొదలుపెట్టి పూర్తి చేయడం ద్వారా విజయదశమి సహకరిస్తుందనే నమ్మకాలు ప్రజల్లో ఉన్నాయి. నమ్మకాలు ఎలా ఉన్నా పట్టుదలగా ఒక కార్యక్రమం చేపట్టడం ద్వారా కన్న కలలు సహకారం అవుతాయి అనే నమ్మకం శాస్త్రీయతను తెలియజేస్తుంది.

సీసీ రోడ్డుపై అధికారులు పర్యవేక్షణ చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు



నవతెలంగాణ - మదనాపురం

ఎన్నో లక్షలు పెట్టి నిర్మాణ పనులు చేపడతారు కానీ ప్రజల అవసరతలు మాత్రం నీటి మూటలుగా మిగిలిస్తారు అనడానికి మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ సీసీ రోడ్డే నిదర్శనమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.కేవిపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్నేళ్లుగా ముందు గ్రామ రైల్వే స్టేషన్ వైపు సీసీ రోడ్డును ఐదు లక్షలు వెచ్చించి పనులు చేపట్టారన్నారు.తరువాత పది లక్షలు కల్పి మొత్తం పదిహేను లక్షలతో రోడ్ నిర్మాణ పనులను చేశారు కానీ ,,పకడ్బందీ నిర్వహణకు శ్రీకారం చుట్టడం మరిచారని సూచించారు. అదే రోడ్డుపై గ్రామ ప్రజలు రైల్వే స్టేషన్ వైపు,పొలాల రైతులు వెళ్ళడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు.జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి ప్రజల అవసర నిమిత్తం కోసం రోడ్డు పనులను సరిచేసి సౌకర్యంగా ఉండుటకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్,మొగిలి, చెన్నయ్య, అజయ్, చిరంజీవి, నారాయణ తదితరులున్నారు.

బీఎస్పీలోచేరిన విజేఆర్



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండలం నియోజకవర్గ కేంద్రానికి చెందిన విజేఆర్ ఫౌండేషన్ అధినేత పర్కటం జగనాథ్ రెడ్డి ఆదివారం మెట్టుపల్లి లో జరిగిన బహిరంగ సభలో బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం బీఎస్పీ పార్టీ నుండి పోటీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు .కావున అందుకు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వది ంచాలని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి సీనియర్ నాయకులు,జిల్లా, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి ముడిసరుకు యువతే : సీపీఐ



ఆత్మకూరు : భారతదేశ అభివృద్ధికి యువశక్తే ముడి సరుకని సిపిఐ జిల్లా నేత ఏ.రాబర్ట్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) వనపర్తి జిల్లా రెండో మహాసభలలో వనపర్తి నూతన జిల్లా సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం నిరుద్యోగ సమస్య, యువజన హక్కులు, విద్యా వైద్యం ఉపాధి లాంటి పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల ముగింపు సమావేశంలో ఏ.రాబర్ట్ మాట్లాడుతూ దేశంలో 60శాతం పైగా యువతే ఉన్నదనీ ఇలాంటి నైపుణ్య యువశక్తిని దేశ అభివృద్ధికి ఉపయోగించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఇలాంటి వాటిపై యువత చైతన్యం అవుతూ సమాజం నడవడికకు ఇరుసుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఏఐవైఎఫ్ నూతన జిల్లా సమితి ఎన్నిక.

ఈ మహాసభలో వనపర్తి జిల్లా నూతన సమితిని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.డి.కుతుబ్ లతో పాటు ఆరుగురుని జిల్లా ఆఫీస్ బేరర్స్ గా,ఏడుగురిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా మరో అయిదుగురిని జిల్లా సమితి సభ్యులుగా,నాలుగు కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సురేష్, సిపిఐ ఆత్మకూర్ పట్టణ నాయకులు లక్ష్మీనారాయణ శెట్టి. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి.కుతూబ్, సంతోష్, ఏఐవైఎఫ్ నాయకులు ఏం.రఘు,రమేష్, కిరణ్ ఇజ్రాయిల్,నిసార్,భరత్, ప్రతాప్ రెడ్డి,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ -రేవల్లి



గౌరీదేవిపల్లి గ్రామానికి చెందిన కొత్త సుగుణమ్మ (65) భర్త బక్కి రెడ్డి. సుగుణమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ మేఘా రెడ్డి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సంతాపం తెలుపుతూ 5,000 /- రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక కాంగ్రెస్ నాయకులతో రమేష్, తిరుపతయ్య, కొత్త గంగాధర్ రెడ్డి, గ్రామంలోని టీఎంఆర్ యువసేన నాయకుల ద్వారా పంపించారని తెలుపుతూ. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం : కాంగ్రెస్

ఆత్మకూర్ : అమరచింత మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు గురించి గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి కల్లుగీత విభాగం చైర్మన్ నాగరాజ్ గౌడ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇట్టి ప్రచార కార్యక్రమాల్లో ప్రజలను నుంచి అమూల్యమైన మంచి స్పందన వస్తుందని, ప్రజలు సోనియాగాంధీ నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకుంటున్నారని, ప్రజలు చెప్పడం చాలా సంతోషమనిపిస్తుందని పేర్కొన్నారు. ఈరోజుల్లో రాష్ట్రంలో గాని కేంద్రంలోని ఉన్న పరిస్థితులను చూస్తే ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిచేయాలేదని విమర్శించారు. 9 సంవత్సరాల నుండి ఇండ్లు, రోడ్లు సరిగా లేవని విమర్శించారు ,అలాగే నియోజకవర్గ పరిస్థితులు నిర్వాకం చూసినట్లయితే ప్రస్తుతం ఉన్న నాయకులను ఏమైనా అడిగితే, ప్రశ్నిస్తే పరుష పదజాలంతో మాటలు మాట్లాడుతున్నారని తిరిగి వారిని ఎన్నుకుంటే వారి కింద బానిసల మాదిరి బతకవలెనా? ఇది ప్రజాస్వామ్య దేశమని స్వేచ్ఛాయిత వాతావరణంలో జీవించాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ ,అమరచిత మండల అధ్యక్షుడు మహేందర్రెడ్డి ,నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్ ,మండల కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, ఏఎస్ సి సెల్ నాయకులు ప్రకాష్, బీసీ సెల్ నాయకులు విష్ణు ,ఎస్టీ సెల్ నాయకులు హనుమంతు నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అవోప ద్వారా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు మెడల్స్



వనపర్తి : వనపర్తి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మెరిట్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వనపర్తి పట్టణ అవోప ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు మెమెంటో మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు నాగ బంది యాదగిరి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాం ఆర్యవైశ్య సంగము గౌరవ అధ్యక్షులు గోనూరు యాదగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దాచ లక్ష్మీనారాయణ పట్టణ అధ్యక్షులు ఆకుతో ట దేవ రాజు కొత్ర రామకృష్ణ దాచ శివకుమార్ అయిత కృష్ణ మోహన్ కంది కొండ సాయి రాము యువజన సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి మారం గోవింద్ గుప్తా కొండ కిషోర్ కొండ మహేష్ గుంత శంకర్ మహిళా సంఘం అధ్యక్షురాలు కలకొండ భాగ్యలక్ష్మి అనంత ఉమామతి ఆకుతోట సుప్రియ కొండూరు మంజుల సహాయనిది వైస్ చైర్మన్ కొండూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వసంత ఆర్య వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో మారుతున్న పరిణామాలు

- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేయనున్న చింతలపల్లి జగదీశ్వర్ రావు
- గెలిపించుకొని తీరుతామంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ నియోజక వర్గంలో రోజురోజుకు రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. దీనితో దిక్కుతోచని దిస్తిలో కార్యకర్తలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల గత మూడు సంవత్సరాలుగా కొల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ క్షీణిస్తున్న దిశలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నేనున్నానని చింతలపల్లి జగదీశ్వరరావు ముందుకు వచ్చి పార్టీని బలోపేతం చేశారు. అదేవిధంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగ సభను కొల్లాపూర్ లో నిర్వహించి లక్షలాది మంది నీ తరలించి కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బతికి ఉందని నిరూపించిన వ్యక్తి జగదీశ్వర్ రావు అని , అలాగే మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రను మండలంలో వెంబడి ఉండి సక్సెస్ చేసిన వ్యక్తి మరియు మండలంలో ఏ వ్యక్తికి ఆపద జరిగిన, మరణించిన ప్రతి కుటుంబాన్ని ఆదుకున్ వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన ఏకైక వ్యక్తి చింతలపల్లి జగదీశ్వర్ రావు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులుకు మరియు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీలో ఉండడానికి బీ పామును కూడా తయారు చేసుకున్నారని. కొల్లాపూర్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న చింతలపల్లి జగదీశ్వర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించు కొంటామని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు తీర్మానించుకున్నట్లు విశ్వాసనీయంగా తెలుస్తుంది. చింతలపల్లి జగదీశ్వరరావు సోషల్ మీడియాలో వస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దని, వదంతులకు , నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. చింతలపల్లి జగదీశ్వర్ రావు ఇంతకాలం తన తో పని చేసిన పార్టీ కార్యకర్తల మనోభావాన్ని గౌరవిస్తారో, లేక అధిష్టా అధిష్టానాన్ని గౌరవిస్తారు వేచిచూడవలసిన సమయం ఆసన్నమైంది.

భావితరాల భవిష్యత్ కోసమే పునర్నిర్మాణం : మంత్రి





నవతెలంగాణ -వనపర్తి

భావితరాల భవిష్యత్తు కోసమే పునర్నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అసాధ్యం అనుకున్న తెలంగాణను సాధించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో మళ్లీ బీర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెచ్చుకున్న తెలంగాణను పునర్నిర్మించుకుంటున్నామన్నారు. రైతుబంధు, ఉచితంగా 24 గంటల ఇవ్వడం సాధ్యం కాదని జానారెడ్డి అన్నారని చెప్పారు. ఆచరణలో దాన్ని సాధ్యం చేసి చూయించామన్నారు. సంక్షేమ పథకాలతో బలహీనవర్గాలకు అండగా నిలిచామన్నారు. అభివృద్ధి పథకాలతో ఉపాధి కల్పిస్తున్నామన్నారు. సగటు సామాన్య జీవులు విద్య, వైద్యం మీద అధిక ఖర్చు చేస్తున్నారని, అటువంటి రంగాలను అభివృద్ధి చేసి పేదలపై ఆర్థిక భారం పడకుండా చేస్తున్నామన్నారు. రూ.3.15 లక్షల తలసరి ఆదాయంతో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలు తెలంగాణ కన్నా వెనకబడి ఉన్నాయన్నారు. ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యల మూలంగానే ఈ అభివృద్ధి సాధ్యం అయిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి రాకతో పల్లెలు కళకళలాడుతున్నాయన్నారు. గత పాలకులు మూడు, నాలుగు దశాబ్దాల పాటు ప్రాజెక్టుల నిర్మాణాలను సాగదీశారని విమర్శించారు. సకాలంలో ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం మూలంగా ఫలితాలు రాకపోగా వ్యయం పెరుగుతుందని, దీనికి ఉదాహరణ జూరాల ప్రాజెక్టు అని మంత్రి చెప్పారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రెండు తరాలు నష్టపోయిందని, అందుకే శరవేగంగా ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందుబాటులోకి తెచ్చామన్నారు. మూడేన్నరేళ్లలో కాళేశ్వరం పూర్తి చేశామన్నారు. రూ.200 ఫించను రూ.2016కు పెంచామన్నారు. ప్రజలు కాంగ్రెస్ గ్యారంటీలు పట్టించుకోరని, తమ బతుకులకు ఎవరు గ్యారంటీ అన్నదే గమనిస్తారన్నారు. జాతీయపార్టీ అయిన కాంగ్రెస్ రాష్ట్రానికో వేషం వేస్తున్నదన్నారు. కండ్ల ముందు జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి సహకారంతో పూర్తి చేశామన్నారు. భవిష్యత్ లో ఏమి అవసరమో ఆలోచించి రేపు ముఖ్యమంత్రి సభలో హామీ తీసుకుంటామన్నారు. సీఎం సభను అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా 10 మంది నాయకులు పార్టీలో చేరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డిని నాయకులు గజమాలతో సన్మానం చేశారు.

విద్యుత్ వాడకం పెరగడమే అభివృద్ధికి సంకేతం : రావుల

రాష్ట్రంలో విద్యుత్ వాడకం పెరగడమే అభివృద్ధికి సంకేతం అని మాజీ ఎంపీ, సీనియర్ నాయకులు రావల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. 2014 లో తెలంగాణ పునర్విభజనపై అనేక అంశాలు సూచించడం జరిగిందని రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అవి సాకారమయ్యాయన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధిపై ఇతర రాష్ట్రాల్లో చర్చ జరుగుతున్నదన్నారు. వనపర్తిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. అందరం కలిసి ఎన్నికల్లో సమిష్టిగా పనిచేద్దామని కార్యకర్తలకు వెలుగునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వనపర్తిలో నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి పట్టంకడతారని రావుల ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, పట్టణ ఎన్నికల ఇంచార్జ్ అరుణ్ ప్రకాష్, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, జిల్లా గొర్రెల కాపరుల జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్లు పుట్టపాకుల మహేష్, పాకనాటి కృష్ణ , తదితర నాయకులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఘనంగా దుర్గామాత పూజ

నవ తెలంగాణ -వనపర్తి,

విజయ దశమి సందర్భంగా టిఎస్ఆర్టిసి వనపర్తి డిపోలో కార్మికులతో కలిసి డిపో మేనేజర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆదివారం పూజలు నిర్వహించారు. సాంప్రదాయ బద్దంగా వాహన పూజ, ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెకానికల్ ఫోర్ మెన్ దేవేందర్, టిఐ మాసపల్లి కృష్ణ, ఎంసి రామారావు ఏడీసీలు శెట్టి. జి మురళీకృష్ణ. దుర్గామాత ఉత్సాహ కమిటీ సభ్యులు రమేష్ సుదర్శన్ చిట్టిబాబు భాస్కర్ సురేష్. జె వి.స్వామి. చలపతి రెడ్డి టాప్ అప్ శీను భీముడు, కృష్ణయ్య ఉన్నారు. నాగేశ్వర్ రెడ్డి శ్రీహరి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

మదనాపురం : మదనాపురం మండలంలోని ఎర్రగట్టు అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అజ్జకొలు సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం, గ్రామ నాయకులు రావుల చంద్రశేఖరరెడ్డిని కలుసుకొని అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి,జయచందర్,పరుషరామ్ రెడ్డి, కృష్ణయ్య ,డైరెక్టర్లు నరసింహులు,నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగట్టు మైసమ్మను దర్శించుకున్న రావుల



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని ఎర్రగట్టు మైసమ్మ అమ్మవారి ఆలయాన్ని మాజీ శాసన,రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి ఆదివారం నాడు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అజ్జకొలు సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం, గ్రామ నాయకులు రావుల చంద్రశేఖరరెడ్డిని కలుసుకొని అభినందనలు తెలియజేశారు. నాటి జ్ఞాపకాలను మళ్లీ నెమరు వేసుకొనే అవకాశం వచ్చినందుకు ఎంతో వైభవంగా ఉందని రావుల అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి,జయచందర్,పరుషరామ్ రెడ్డి, డైరెక్టర్లు నరసింహులు,నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

కర్రతో దాడి చేసిన వ్యక్తిపై కేసు

నవ తెలంగాణ -రేవల్లి

తలుపునూరు తాండకు చెందిన మూడవత్ తుల్చ శనివారం రాత్రి మద్యం తాగి వచ్చి, అదే తండాకు చెందిన రూకలి అనే ఆమెతో, పాత కక్షలు మనసులో పెట్టుకొని ఘర్షణకు దిగి బూతు మాటలు తిట్టడమే కాకుండా, చేయి చేసుకున్నాడు. తన తల్లిపై చెయ్యి చేసుకున్నాడని కుమారుడు గోవిందు వెళ్లి అడ్డు పడినందుకు, తాగిన మత్తులో ఉన్న మూడవత్ తుల్చా అనే వ్యక్తి కర్రతో గోవిందు తలపై కొట్టాడు. విషయం ఆదివారం మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ టికెట్ పై తొలగని ఉత్కంఠ







నవ తెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని మక్తల్ నియోజకవర్గం రెండు జిల్లాలతో కలిసి ఉన్నది. ఆత్మకూరు, అమర చింత మండలాలు వనపర్తి జిల్లా, మక్తల్ ,మాగనూరు, ఊట్కూరు,కృష్ణ, మండలాలు నారాయణపేట జిల్లాలో కలిసి ఉన్నాయి. అయితే ఇట్టి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇదివరకు రాబోయే శాసనసభలో ఎన్నికలకు సంబంధించి పోటీ అభ్యర్థులను మక్తల్ సెగ్మెంటుకు ఇంకా ప్రకటించలేదు. దీనితో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. పార్టీ నుంచి గతంలో ఆశావాహులు దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో నియోజకవర్గం నుండి ఏడుగురు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అయితే ఇటీవల మొదటి జాబితా ప్రకటించినప్పటికీ మొత్తం నియోజకవర్గం కార్యకర్తలు సందేహంతో ఉన్నారు. పార్టీ నాయకులు తెలియజేసిన స్వరాల ప్రకారం ముఖ్యంగా ఇద్దరు ప్రధానంగా టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. వారిలో 1.వాకిటి శ్రీహరి ,2 ప్రశాంత్ కుమార్ రెడ్డి వీరు తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నియోజకవర్గంలో కలిసిన ఆత్మకురు,అమర చింత మండలాలు గతంలో అమరచింత నియోజకవర్గంగా ఉండేవి,అయితే ఇటీవల నియోజకవర్గ పునర్విభజన లో భాగంగా అమర చింత నియోజకవర్గం రద్దు కావడంతో అమర చింత నియోజక వర్గం కనుమరుగైంది. దానితో ఆ ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఒకరిని, ప్రస్తుత మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న నాయకుడిని మరికొందరు ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. అయితే వీటిలో వాకిటి శ్రీహరి నియోజకవర్గ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇతను సర్పంచ్, మరియు జడ్పిటిసి ఫ్లో లీడర్గా రాజకీయ అనుభవం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి .అయితే ఇదే నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు వీరారెడ్డి కుమారుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇటీవల మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే వీరి తండ్రిగారైన కీర్తిశేషులు దివంగత వీరారెడ్డి తో పరిచయం గల నాయకులు ఉండడంతో ఎమ్మెల్యే పోటీకి ఆశిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ మొదటి జాబితా విడుదల సందర్భంగా కే ప్రశాంత్ రెడ్డికి టికెట్లు వచ్చే అవకాశాలున్నట్లు ప్రచారం కావడంతో వాకిటి శ్రీహరి అభిమానులు మొత్తం నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాకిటి శ్రేయతికి మద్దతు ఇవ్వాలని అభిమానులు కోరారు ఇటి విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకుపోవాలని కోరారు మరియు దేవాలయాలలో పూజలు నిర్వహించారు. పార్టీ అధిష్టానం మాత్రం వివిధ మండల, స్థానిక నాయకులు మరియు ప్రత్యర్థులను దృష్టిలో ఉంచుకొని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైనట్లు అధిష్టాన వర్గం నిమగ్నమైనట్లు సమాచారం. ఒక దశలో బీసీ వర్గానికి టికెట్ ఇవ్వాలని కొందరు అధ్యక్షన దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం అయితే ప్రత్యర్థులను దృష్టిలో ఉంచుకొని ఉంచుకొని టికెట్ ఇచ్చే అవకాశాన్ని అధిష్టానం తీవ్రంగా పరిశీలిస్తుంది. మొత్తం మీద నియోజకవర్గంలో ఎవరికి టికెట్ వస్తుందా అనేది నాయకులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. నేడు తేరపడే అవకాశాలు ఉన్నాయి.

ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ర దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగానే, దుర్గ మాత దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు

సర్పంచ్‌ను పరామర్శించిన మంత్రి



నవ తెలంగాణ -రేవల్లి

గోపాల్ పేట్ మండలం బుద్దారం గ్రామానికి చెందిన బిళ్ళకంటి రామారావు (70) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కుమారుడు రాజు సతీమణి గ్రామ సర్పంచ్ పద్మమ్మ ఇట్టి విషయం తెలుసుకున్న మంత్రి నిరంజన్ రెడ్డి సర్పంచ్ ఇంటికి వెళ్లి, మృతి చెందిన రామారావు సతీమణిని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, శ్రావణ్ కుమార్, అర్రు విష్ణు, శేఖర్ గౌడ్, నాగరాజు హర్యా నాయక్, శివకుమార్, కుర్మయ్య, తోళ్ల రవి, జంప్ల నాయక్, ఓంకార్, శేఖర్, వెంకటేష్, రాముడు, శ్రీను ఉన్నారు.

.ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ - వీపనగండ్ల

దసరా పండుగ సందర్భంగా దేవీ నవరాత్రి ఉ ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలను మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నక్క విష్ణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైయస్, వెంకటయ్య కావలి మహేష్, ఎస్ రవీందర్ రెడ్డి, గోపి బాలపీరు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఏదో ఒక పథకాన్ని అందిస్తున్నరని వాటికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మారేడుమాన్ దిన్నే గ్రామంలో గ్రామ సర్పంచ్ గన్నోజుల సునీత శ్రీ కష్ణమాచారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీతారాం నాయక్, వారి కుటుంబ సభ్యులు 15 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, యాపట్ల ఉపసర్పంచ్ అజయ్ కుమార్, గుంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మండలం హౌస్ పెయింటింగ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో ఆదివారం హౌస్ పెయింటింగ్ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పెయింటింగ్ కార్మికులకు పలు డిమాండ్లను చర్చించుకున్నారు. అనంతరం మండల నూతన హౌసింగ్ పెయింటింగ్ కార్మికుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు జక్కుల కుమారు,మిద్దె నరసింహ అధ్యక్షులు కోళ్ల సుదర్శన్ఉపాధ్యక్షులు జక్కుల మల్లేష్, ఈరపాగ నరసింహ, ప్రధాన కార్యదర్శి మొట్టే సుధాకర్, కార్యదర్శులుగా జంగం శివ, మనమోని లింగస్వామి, సహాయ కార్యదర్శిలు నల్లవాలా,బాలు గడ్డం చిన్నయ్య , కోశాధికారులు పుట్ట శివ, దేవరపాగా శ్రీరాములు,సలహాదారులు ఎండి.గౌస్, జక్కుల కురుమయ్య, మారేడుశ్రీను, కార్యవర్గ సభ్యులుమారుతి, శ్రీకాంత్ ,దేవరపాగా రాజు,నాగపూర్ విష్ణు,గడ్డిగోపుల రామకృష్ణ, శివ,దూదేకుల ఉస్సేన్, గంట్రావ్ పల్లి సాయిరాం, రాజు గౌడ్, నాగపూరి రాముడు, దేవుని తిరుమలా పూర్ రామకృష్ణ, కల్వకోల్ రాజు, నక్కలపల్లి ఈశ్వర్‌లి కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు జక్కుల కుమార్, వీరపాగ నరసింహ తెలిపారు.

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పూజలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

దసరా పండుగ సందర్భంగా దేవి నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించిన తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులు కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని,చల్లగా చూడాలని ఆ తల్లిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.ఈకార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్టా రాజేందర్ గౌడ్ , పెదకారపాముల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు లక్ష్మణ శెట్టి, సోమిశెట్టి రాజశేఖర్, జనంపల్లి సాయి ప్రకాష్., ,బిఆర్ఎస్ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి చేరిన చింతలపల్లి జగదీశ్వర్ రావు



నవతెలంగాణ- కొల్లాపూర్

కాంగ్రెస్ పార్టీ డీసీ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు కొల్లాపూర్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించినప్పటికి పార్టీ అధిష్టానం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీకి చింతలపల్లి జగదీశ్వర్ రావు రాజీనామా చేసి శుక్రవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కొల్లాపూర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా బీఫామును కూడా ఆయన అందుకున్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జానారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, తదితరులు హైదరాబాదులో జగదీశ్వర్ రావు తో చర్చలు జరిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చి సముచిత స్థానంతో గౌరవిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో మాజీ మంత్రి జానారెడ్డి సమక్షంలో చింతలపల్లి జగదీశ్వర్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ -వంగూరు

డా. చిక్కుడు యశ్వంత్ , అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య. వంగూరు మండల పరిధిలోని ఉమ్మాపూర్ గ్రామానికి చెందిన మైబెల్లి మరణించగా అది తెలుసుకొని వారి స్వగృహంలో పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, 5 వెలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు

బిజినేపల్లి : మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో వట్టెం లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఆదేశానుసారం గుడ్ల నర్వ కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు లేట్ల బాలస్వామి ప్రధాన కార్యదర్శి అత్తినారపు సంజీవ దేవుల నాయక్ మాజీ ఎంపిటిసి లేట్ల రాములు వట్టెం బాల నారాయణ వెంకటయ్య మండల కిసాన్ మేళా అధ్యక్షులు రామగల మన్యం బీరయ్య లేట్ల ప్రశాంత్తిదరులు పాల్గొని ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ- వంగూరు

వంగూర్ మండలం ఉమ్మాపూర్ గ్రామంలోని మైబెల్లీ అనారోగ్యంతో తెల్లవారుజామున చనిపోవడం జరిగింది అది తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఉమ్మాపూర్ గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి, నివాళులు అర్పించారు. కుటుంబానికి భరోసా కల్పించి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజి సుధా అంకు సురేందర్ తదితరులున్నారు.

పార్టీ దిమ్మెకు ఎన్నికల నియమావలి వర్తించదా ?

నవతెలంగాణ - ఉప్పునుంతల



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు చేస్తూ అక్టోబర్ 9న ఎన్నికల నగారా మోగించింది. ఎన్నికల నియమ నిబంధనలు అమలు చేస్తూ నియమావళి పాటించాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశించింది.ఎన్నికల కోడ్ వచ్చి 13 రోజులు కావస్తున్న ఎన్నికల అధికారులు పార్టీల జెండాల గుర్తులు, పేర్లు కనిపించకుండా ముసుగు వేయవలసిన అధికారులు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జెండాకు ఎలాంటి ముసుగు ధరించకుండా మర్చిపోయారు. పసుపు కలర్ లో దగదగ మెరుస్తూ ఆదివారం దర్శనమిచ్చిన టిడిపి దిమ్మెను నవ తెలంగాణ క్లిక్ అనిపించింది.

పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆయుధపూజ 'వాహనపుజ

నవతెలంగాణ - కందనూలు

పోలీస్ వెల్ఫేర్ స్టోర్ యొక్క సేవలు నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ సిబ్బందికి అందేలా చూడాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో దసరా పండుగ సందర్భంగా ఆయుధపూజ , వాహనపుజా చేసిన తరువాత ఏ ఆర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న అన్ని వింగ్స్ లను పరిశీలించారు అలాగే పోలీస్ వెల్ఫేర్ స్టోర్ , బార్బర్ సెలూన్ నీ పరిశీలించిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాద్ , ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ భరత్, నాగర్ కర్నూల్ డీఎస్పీ మోహన్ కుమార్ , ఏ ఆర్ డి ఎస్ పి నర్సింహ చారీ , నాగర్ కర్నూల్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి జగన్, రాఘవరావు ఆర్ ఎస్ ఐ లు , నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ ఎస్ ఐ గునవర్ధన్ మరియు దాదాపుగా 50 మంది పోలీస్ సిబ్బంది మరియు పోలీస్ వాహనాల డ్రైవర్స్ పాల్గొన్నారు

చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు..

- మధ్యం, డబ్బులు సీజ్
- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నవతెలంగాణ- కందనూలు



తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల నేపత్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలెక్షన్ కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్టులు , (01) ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ మరియు (05) ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద వచ్చే ప్రతి వాహనాలను 24x7 ముమ్మర తనిఖీ చేశారు. దీనిలో బాగంగా నాగర్ కుర్నూల్ జిల్లాలో చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీలో నిన్న ఉదయం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు అనగా 24 గంటలలో , 17 క్యాష్ సీజ్ కేసులు చేసి 10,64,100/- క్యాష్ నీ సీజ్ చేయడం జరిగింది , 11 లిక్కర్ కేసులు చేసి 105.12లిటర్స్ మద్యంని సీజ్ చేశారని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్ తెలిపారు.

ఘనంగా కొమరం భీమ్ జయంతి

నవతెలంగాణ -పదర

జల్ జంగిల్ జమీన్ నినాదంతో గిరిపుత్రుల హక్కుల కోసం సాయుధ పోరాటం చేసిన యోధుడు నిజం పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన సాయుధ యోధుడు కొమరం భీం జయంతి వేడుకల్ని ఆదివారం పదర మండల కేంద్రంలో ఆదివాసీలు ఘనంగా జరుపుకున్నారు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం చెంచు కాలనీ నుండి వేకానంద చౌరస్తవరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ మాట్లాడుతూ..కొమరం భీం ఆశయ సాధన కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్



రాయ శ్రీనివాసులు,ఎంపిటిసి ఎల్లమ్మ,,కొమురం భీం అధ్యక్షుడు అంజి,దాసరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం శుభప్రదం

- బస్సు ప్రయాణం చేస్తే అనేక పథకాలు అమలు
- నాగర్ కర్నూల్ డిపో ఆర్టీసీ డిఎం టి. దేవరాజు

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం శుభ ప్రదం. ఆర్టీసీ ప్రయాణం ద్వారా సుఖమైన జీవితం సురక్షితమైన ప్రయాణంతోపాటు అనేక పథకాలు అమలులో ఉన్నాయి. పెండ్లిలు పేరంటాలకు తీర్థయాత్రలకు తక్కువ ఛార్జితో గమ్యం చేర్చబడును. ఆర్టీసీ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎండి సంజన అనేక పథకాలు తీసుకొచ్చారు. ప్రయాణికులు ఆర్టీసీ కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకొని సుఖవంతమైన ప్రయాణం చేయగలరని నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిఎం టి దేవరాజు అన్నారు. ఆయన నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ -మహబూగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవ : ఆర్టీసీ ప్రయాణం సుఖవంతమైనదని మీరు ఎలా భరోసా ఇస్తారు ?

డిఎం : ప్రైవేటు లో ప్రయాణం కన్నా ఆర్టీసీ ప్రయాణం సుఖవంతమైనదని చెప్పవచ్చు. ప్రైవేటులో ప్రయాణం చేస్తే అనుభవం లేని డ్రైవర్ల వల్ల అనర్థం కలుగుతుంది. ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. వాహనాలకు ఫిట్నెస్ ఉండదు. బీమా సౌకర్యం ఉండదు. ముఖ్యంగా కాల చెందిన వాహనాల వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా శిక్షణ లేని డ్రైవర్ల వల్ల జరిగే ప్రమాదాలకు భీమా సౌకర్యం సైతం ఉండదు. అందుకే ప్రయాణికులు ఆర్టీసీ లోనే ప్రయాణం చేయాలని కోరుతున్నాం.

నవ : కండక్టర్ డ్రైవర్లకు మీరు ఎటువంటి సలహాలు సూచనలు ఇస్తున్నారు.

డీఎం : ప్రయాణికులు మన దేవుళ్ళు వారి క్షేమం కోసమే మనం పాటుపడాలి. ఎవరైనా ప్రయాణికుడు చెయ్యి ఎత్తితే బస్సును ఆపి ఎక్కించుకోవాలి. ప్రతి బస్సులో నలుగురు ఆరుగురుని ఆనందంగా తీసుకెళ్లాలి.. ముఖ్యంగా ప్రధాన చౌరస్తాల దగ్గర అనేకమంది బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. అది గమనించి ప్రజల యొక్క మనో భావాలను గుర్తించి బస్సులను నిలపాలి. మనం మంచి ప్రవర్తన కలిగిన వారిగా ఉండాలి డ్రైవర్ కండక్టర్ మంచి సద్గుణాలు కలిగి ఉంటే ప్రయాణికులు మన బస్సులో వస్తారు. బ్రేక్ డౌన్ నుంచి మనం అధిగమించాలి. నిత్యం ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలి. బస్సు ప్రయాణంలో సెల్ ఫోన్ వాడడం పూర్తిగా నిషేధించ బడింది. కండక్టర్ డ్రైవర్లకు అనేక రకాల కౌన్సిలింగ్ ఇస్తున్నాం. కండక్టర్ డ్రైవర్ల నిర్వాకం పై ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందిస్తున్నాం. ఫిర్యాదులను పరిష్కారం చేస్తున్నాం. జీరో బ్రేక్ డౌన్ జీరో ఆక్సిడెంట్ అనే నినాదాన్ని పాటిస్తున్నాం. టీవీ9 టికెట్స్ ద్వారా 30 కిలోమీటర్ల దూరంలో రానుపోను



50 రూపాయలకే పొద్దస్త మానం ప్రయాణం చేయవచ్చు. టి 60 ద్వారా 60 కిలోమీటర్లను వంద రూపాయలకే ప్రయాణం చేసే అవకాశాలు ఆర్టీసీ బస్సు కల్పిస్తుంది. ఇక శు భకార్యాలు పెళ్లిళ్లకు సైతం ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తోంది. ఈనెల 18 నుండి 30 వరకు దసరా సందర్భంగా బహుమతుల ప్రధానం చేయ నున్నాము. ఈ సమయంలో ప్రయాణం చేసిన వారు టికెట్ల మీద తమ పేర్లు నమోదు చేసి బస్టాండ్ సమీపంలో గల బాక్స్ లో వేయాలి. లక్కీ దీప్తి ఇస్తే పేర్లు వెళ్లినవారు బహుమతి పొందవచ్చు. ఒక్కో గిఫ్ట్ 9990 రూపాయల విలువగల ది ఉంటుంది .

నవ : కుటుంబ నేపథ్యం జీవిత విశేషాలు తెలపండి.

డీ ఎం : మాది వ్యవసాయ కుటుంబ. మా సొంత ఊరు ఖమ్మం జిల్లా వైరా మండలం సిర్పూర్ గ్రామ మా నాన్న రత్నం మా అమ్మ మాణిక్యమ్మ. ఒక అన్న ఉన్నారు అతని పేరు రాజారావు. నేను 10 వరకు ఖమ్మం జిల్లా కామేపల్లిలో చదివాను. ఇంటర్ మధిర డిగ్రీ నందిగామ పీజీ నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో చేశాను. మొదటి అపాయింట్మెంట్ టి ఐ గా 2004 నిజామాబాదులో చేశాను. నాకు సెటిల్ అంటే బాగా ఇష్టం. ఆడుతుంటాను. సంగీతం అంటే ఇష్టపడతారు. శాకాహారంతోపాటు చేపల కూర అంటే ఇష్టం. మందు మత్తు పానీయాలకు అలవాటు లేదు. సెలవు వస్తే రెస్ట్ తీసుకోవడం ప్రయాణాలు చేయాలని ఉండదు. స్వతంత్ర సమరయోధులు అహింస సద్ధాంత కర్త మహాత్మ గాంధీ అంటే ఇష్టం. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే గౌరవం.

అధికార పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారు..

- ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

అధికార పార్టీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అబద్ధపు మాటలు, వాగ్దానాలతో నియోజకవర్గ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్, పడకల్, పెద్దూరు తాండ గ్రామాలలో ఆదివారం సిడబ్ల్యుసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కసిరెడ్డి నారాయణరెడ్డి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతగానితనం వల్లే నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనుకబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నా రాజీనామా గురించి మాట్లాడే నైతిక హక్కు జైపాల్ యాదవ్ కు లేదని, ఆయన తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా గెలుపొంది టిఆర్ఎస్ లో చేరిన సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీలో చేరారా అంటూ ఆయన ప్రశ్నించారు. పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతూ నా వంక ఎవరు చూడడం లేదని అనుకుంటారు జైపాల్ యాదవ్ సైతం అదే మాదిరిగా ఆలోచిస్తున్నారని పెద్దవా చేశారు. నియోజవర్గంలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కేవలం పైరవీ లు మాత్రమే చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు సాగునీరు విద్య వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి ప్రధాన కాలువల ద్వారా సాగునీరు సాగునీరు అందించింది ఎవరో ఈ ప్రాంత రైతాంగానికి తెలుసునని అన్నారు. అబద్ధపు ప్రచారంతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

29న ఏఐవైఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలు



నవతెలంగాణ- కొల్లాపూర్

ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆర్ ఇంద్ర కొల్లాపూర్ మండల ఏఐవైఎఫ్ అధ్యక్షుడు ఎండి యూసుఫ్ కొల్లాపూర్ పట్టణ ఏఐవైఎఫ్ కార్యదర్శి ఎండి నవీద్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రియమైన యువతి యువకులారా ఈనెల తేది 29 30 అక్టోబర్ 2023 హిమాయత్ నగర్ హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి లౌకిక ప్రజాసామీక ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని పాదు కోల్పడానికి అఖిలభారత యువజన సమాఖ్య నిరంతరం కృషి సంకల్పుతున్నది దేశం కోసం ప్రాణ తర్పణ చేసిన భగత్ సింగ్ రాజ్గురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వరసత్వాన్ని పుణికించుకొని స్వతంత్ర ఉద్యమంలో యువతలను సమీకరించి విరోచితమైన పోరాటం చేసింది దేశాన్ని పట్టిపీడిస్తున్న తెల్లదొరలను తరిమింది ఈ దేశ స్వతంత్ర అనంతరం నల్లదొరల దోపిడిని అడ్డుకునేందుకు 1959 మే మూడవ తేదీన ఏఐవైఎఫ్ గా ఆవిర్భవించింది పొత్తిళ్లలోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజనహక్కుల సాధనకు సామాజిక అభివృద్ధికి పాటుపడుతూ యువజన ఉద్యమాల వేదికగా ముందుకు సాగిపోతున్న ఏఐవైఎఫ్ పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని సమగ్ర యువజన విధానం కోసం విద్యా వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నల్దాస్ రమేష్ శివ సంతోష్ దాసు రవి శివ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారేడు శివశంకర్, బిజ్జా శ్రీనివాసులు మాజీ ఈర్ల భుపేష్ బాబు వాల్ పోస్టర్ ఆవిష్కరించి వారు మాట్లాడుతూ నిరుద్యోగి యువతీ యువకుల్లారా మేల్కోండి, ఈనెల తేది 29 30 అక్టోబర్ 2023 నా తెర పంత్ హిమాయత్ నగర్ హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఈ నెల 2023 అక్టోబర్ 29 నుండి 30 వరకు జరుగు అఖిలభారత యువజన సమాఖ్య రెండవ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక ఆర్థిక సహాయ సహకారాలు అందించి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈర్ల భూపేష్, ఏఐవైఎఫ్ నాయకులు పరశు రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ ముష్టిపల్లి పెద్దకారుపాముల యాపట్ల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నీ వీడి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముష్టిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు బిరం శ్రీనివాస్ రెడ్డి, పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన అవ్వగారి లక్ష్మయ్య, బాల నారాయణ, యాపట్ల గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డి, పెద్ద కార్పాములకు చెందిన సురేందర్ అదేవిధంగా ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియమ్మ ఏ లక్ష్యంతో ప్రత్యేక తెలంగాణను ఇచ్చిందో వాటిని విస్మరించి సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకే పదవులు కట్ట పెట్టారని, గత తొమ్మిది సంవత్సరాలుగా తన మాయమాటలతో ప్రజలను, యువకులను ఉద్యోగాల పేరిట, రైతులను మోసం చేస్తూ కాలం నెట్టుకొస్తున్నాడని, సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను మరచి సంపాదనే ముఖ్యంగా అహంకార ధోరణితో నియంత పాలన చేస్తున్నారని వీటిని భరించలేకనే బిఆర్ఎస్ పార్టీని వీడి యువకులు, రైతులు, ప్రజలు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మాజీ గంధారాయ చైర్మన్ నాగపురి విష్ణు, పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే భీరం మాయ మాటలు ఎవరు నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం అంకిరావు పల్లి, ముక్కిడి గుండం, బొడబండ తాండ మరియు కొల్లాపూర్ పట్టణానికి చెందిన నాయకులు ఆదివారం రోజు కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సమక్షంలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి మాయ మాటలు ఎవరు నమ్మి మోసపోవద్దని జూపల్లి అన్నారు. నాయకుల మాయ మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు ఘర్ వాపసి తో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అంకిరావు పల్లి గ్రామం నుంచి జిలకర శ్రీకాంత్,ఎల్లపోగు కురు మయ్యా,ఎల్లపోగు నాగరాజు, కద్దల ఈశ్వర్,జిలకర మద్దిలేటి.ముక్కిడి గుండం గ్రామం నుంచి దేశవత్ వెంకటేష్, దేశవత్ బద్దులిబిబోడబండ తాండ గ్రామం నుంచి హరిలాల్ నాయక్‌లిబికొల్లాపూర్ టౌన్ లో 17 వ వార్డ్ కి చెందిన గిన్నెల వెంకటేశ్వర్లు చేరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మండల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతారా : శారద లోకేష్

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

మక్తల్ బహిరంగ సభలో ఇచ్చిన హామీలు ఏమైనవి కేటీఆర్‌బిఅని వారు ప్రశ్నించారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో జరిగిన మాదాసి, మదారి కురువల ఆత్మీయ సమ్మేళన సభలో నియోజకవర్గ అధ్యక్షులు సరదా లోకేష్ మాట్లాడుతూ మాదాసి, మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేసి రాజ్యాంగబద్ధంగా సంక్రమించే హక్కులను పరిరక్షించాలని,దాదాపుగా అయిదు సంవత్సరాలు గడిచినా మాకు న్యాయం చేయలేక పోయారని మదాసి, మదారి కురువ కొల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు శారద లోకేష్ అన్నారు.హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి మదాసి, మదారి కులస్థులంతా ఏకతాటిపై నిలిచి సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా మదారి, మదాసి కురువలకు తహసీల్దార్‌ల ద్వారా ఎస్సీ సర్టిఫికెట్లు జారీ



చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమావేశంలో తాలూకా ఉపాధ్యక్షుడు బండారు స్వామి, తిరుపతయ్య, రాంబాబు, శేశన్న,కురుమయ్య, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు దండు చంద్రయ్య, గౌరవ అధ్యక్షులు లు ఈదన్న కొల్లే ఈశ్వర్, ఓరే వెంకటస్వామి, జిల్లా నాయకులు మల్లయ్య,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన వట్టెం లక్ష్మమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మండల ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా ఆ కుటుంబానికి ఓదార్చి మనోధైర్యాన్ని చెప్పారు కార్యక్రమంలో డప్పు లక్ష్మణ్ వట్టెం చెన్నయ్య వట్టెం ప్రశాంత్ లేట్ల ప్రశాంత్ పాల్గొన్నారు

క్రీడాకారులకు క్రీడా దుస్తులందజేత



నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలు.. క్రీడాకారుల మధ్య, అన్ని వర్గాల యువకుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఊరుకొండ ఎస్సై డి.లెనిన్ అన్నారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని ఇప్పపహాడ్ గ్రామంలో విజయదశమి పర్వదినం సందర్భంగా గ్రామ మాజీ ఉప సర్పంచ్ దుబ్బ రవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు ఎస్సై లెనిన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలు ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రికెట్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో క్రికెట్ జట్టుల కెప్టెన్ లు శివ, ఎండి.షరీఫ్, రవి, హరీష్, గ్రామ పెద్దలు, గ్రామ యువ నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చూపు.. కాంగ్రెస్ వైపు



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం గుట్ట మీద తండా లో గ్రామ ప్రజలందరూ ఏకమై ముక్కుమడిగా వార్డ్ మెంబర్ తో కలసి బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్ లో చేరారు. గువ్వల బాలరాజు వ్యవహార శైలి నచ్చక, మా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు మోసం చేశాడు. తండా ప్రజలు డా.వంశీకృష్ణ సమక్షంలో పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. కాంగ్రెస్ 6 గ్యారంటీలు. ధైర్యంగా ఉండండి కేంద్రంలో,రాష్ట్రంలో మన అచ్చంపేటలో హస్తం గెలుస్తుంది, పేదోడి కడుపు నింపుతుంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, జెడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ అరుణ్ నరసింహ రెడ్డి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు రాందాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రేనయ్య ప్రధాన కార్యదర్శి రాత్లావత్ కృష్ణ, గ్రామ ఉప సర్పంచ్ భాగ్య జైపాల్, తుక్కారం, బిచ్య , రతన్ సింగ్, వి.బాలు, తిరుపతయ్య గౌడ్ ,శేఖర్ గౌడ్, గోవింద్ సింగ్, శ్రీను, భాస్కర్, మత్రు, రమేష్, సీనియర్, యూత్ నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌పిఎల్ విజేతలకు బహుమతులు అందజేత..

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గున్నేల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాచూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 పోటీలలో గెలుపొందిన విజేతలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు , సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు గున్నెళ్ళ శ్రీనివాస్ , హరి కిషన్, సంతోష్ చారి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో పి బీ కే ఎస్ టీం , స్వచ్ఛభారత్ టీం లు తలపడగా పి బి కే ఎస్ టీం ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించింది. అలాగే రెండవ బహుమతి స్వచ్ భారత్ భారత్ టీం , మూడవ బహుమతి రాహుల్ గాంధీ టీం సాధించిందిచాయి. మొదటి విజేతకు రూ. 30 వేలు , రెండో విజేతకు రూ. 20వేలు , మూడవ బహుమతి రూ.10 వేలు , బహుమతులను అందజేశారు. ఆర్ పి ఎల్ సీజన్ 3 లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తరుణ్ ఆఫ్ ద సిరీస్ గా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రశాంత్ , రాజు ,శ్రావణ్ , వెంకటేష్, కృష్ణమాచారి, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

నవ తెలంగాణ గట్టు

పొలం పనులు చేసుకొని ప్రశాంతంగా బతుకుందామన్న విద్యుత్ షాక్‌కు మృతి చెందాడు. గట్టు ఎస్సై నందికర్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. గట్టు మండల పరిధిలోని వాయిల కుంట తాండ గ్రామానికి చెందిన వెంకటేష్ నాయక్ (45) రోజులాగే శుక్రవారం రాత్రి పొలానికి నీళ్లు పెట్టాలని ఇంటి నుంచి వెళ్లాడు అక్కడ మోటర్ స్టార్ట్ పోవడంతో వెళ్లి చూద్దామని కిందపడిన వైరు అకస్మాత్తుగా చేకితాలికి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈయన రెండు రోజుల నుంచి కనపడటం లేదని కుటుంబ సభ్యులు వెతికారు. కానీ దొరకకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం పొలం దగ్గర కనిపించడంతో ఒక్కసారిగా కన్నీరు పెట్టుకున్నారు మృతుడికి భార్య ఒక కొడుకు ఒక కూతురు ఉన్నట్లు తెలిపారు. పోస్టుమార్టం కొరకు గద్వాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేతావత్ నీలమ్మ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్ వాళ్లకు ఓటు వాడికి హక్కు లేదు

• ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ- కోస్గి..

9 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని హైదరాబాద్ కి పరిమితమయ్యాడని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి, గుండ్లపల్లి గ్రామంలో ప్రచారాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 గ్యారంటీలు అంటూ రాత్రిపూట తిరుగుతు అసమ్మతి నాయకులకు గాలం వేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నికల అప్పుడు మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డిని వంద మీటర్ల లోతున బొంద పెడతా అన్నావు. నీవు బొంద పెట్టే వాడవు అయితే గురునాథ్ రెడ్డి ఇంటికి ఎందుకు వెళ్లావు... పిసిసి అధ్యక్షుడవు... గుర్నాథ్ రెడ్డి లేకపోతే గెలువలేవా... అని ఎద్దేవా చేశారు.పక్క రాష్ట్రంలో కరెంటు ఇవ్వడం లేదని రైతులే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కరోనా సమయంలో కాంగ్రెస్ నాయకులు కనపడలేదని ఇప్పుడు ఓట్ల కోసం ఇల్లు ఇల్లు తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. కెసిఆర్ చేపట్టిన సంక్షేపతకాలనే కాంగ్రెస్ వాళ్ల కాపీ కొట్టి అమలు చేస్తున్నారని అన్నారు.60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని స్కాములు, కుంభకోణాలను చేశారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. పింఛన్లు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, రైతు బీమా , ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేపట్టి రైతులను ఆదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, పిఎసిఎస్ చైర్మన్ భీమిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు మేకల రాజేష్, కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీనివాస్, బాల్రాజ్, అమృతమ్మ, రాజశేఖర్ రెడ్డి,శంకరయ్య, హనుమంతు తదితరులు ఉన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయపేట జిల్లా బైరంకొండ లో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నారాయణ పేట కోర్టు ఆదేశాల మేరకు ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సును డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ ఎస్.నాగేశ్వరి పారా లీగల్ వాలెంటర్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే.లక్ష్మిపతి మాట్లాడుతూ న్యాయ సేవ సంస్థలో ప్రజలకు వారి హక్కుల గురించి న్యాయ సంస్థల ద్వారా పరిష్కారాన్ని పొందడంపై అవగాహన కల్పించారు. న్యాయాన్ని పొందడంలో న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, న్యాయ సహాయం, న్యాయవాది, తీర్పు, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టం, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ ఆడది ఆభాల కాదు ఆదిశక్తి, స్త్రీ మరియు పురుష ఆధిక్యత, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డీగే హెూమ్, విత్తనాలు, మందులు, భూమి సాగు చేసే విధానం, రైతు బందు, గవర్నమెంట్ వచ్చే బెనిఫిట్స్ , రైతు చట్టాలపై , ఎరువుల చట్టం, భూమిసాగు విధానం వంటివాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణగౌడ్ , భీంరెడ్డి, పారా లీగల్ వాలంటీర్స్ కే.ఆశప్ప , బాలరాజ్ మరియు గ్రామ సర్పంచ్ నర్సిములు, పోలమ్మ బాలప్ప, భీమేష్, సాయబన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును తవ్వారు.. పూడ్చడం మరిచారు



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తా నుండి దామరగిద్ద వైపు వెళ్లే రోడ్డు మార్గాన పబ్లిక్ టాయిలెట్ (చందన ఫూట్ వేర్) ముందర ప్రధాన రహదారిని వీధి దీపాల వైర్ల కలెక్షన్ కోసం రహదారిని తవ్వి పనులు పూర్తి చేశారు. పనులు అయిన తర్వాత తవ్విన రోడ్డును పూడ్చడం వదిలేశారు. అందువలన ఆ రోడ్డుపై వెళ్లే వాహనదారులకు, ద్విచక్ర వాహనదారులకు, పాదాచారులకు గుంతగా ఏర్పడి కంకర తేలడంతో ఇబ్బందికరంగా ఉందని ప్రజలు వాపోవుచున్నారు. ద్విచక్ర వాహనాలు వెళ్లే సమయాలలో టైర్ల కింద కంకర స్లిప్ అయినచో పక్కనే వెళుతున్న పాదాచారులకు,వీధి వ్యాపారులకు, షాపులలో విధులు నిర్వహిస్తున్న వారికి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని వారు వాపోవుచున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వెంటనే తవ్విన రోడ్డును మరమ్మతులు చేయించగలరని ప్రజలు కోరుతన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ- ధరూర్

గద్వాల పట్టణంలోని జెడ్పి చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో ధరూర్, ర్యాలంపాడ్, జాంపల్లి, ద్యాగదొడ్డి, నెట్టెంపాడు,పాల్వాయి, గోర్లఖాన్ దొడ్డి, గట్టు, ఇందువాసి,నల్లగట్టు తాండ,కేటిదొడ్డి,ఇర్కిచేడ్, కాకులారం, ఆలూరు, తుమ్మలచెరువు,మదనపల్లె, పుటాన్ పల్లి లకు చెందిన బిఆర్ఎస్ బిజెపి నాయకులు దాదాపు 2000 మంది గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు... కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలకు మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చేరినవారు తెలిపారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,గట్టు సత్యనారాయణ, కృష్ణమూర్తి, శ్రీనివాస్ గౌడ్,నల్లారెడ్డి, గట్టు మా బాషా, అల్వాల రాజశేఖరరెడ్డి, జాకిర్, శ్రీకాంత్ రెడ్డి,ద్యాగదొడ్డి మాజీ సర్పంచ్ ఉపరి కిష్టప్ప ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు..

గట్టు : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ప్రజా పోరాట యువ నాయకులు మాచర్ల ప్రకాష్ గద్వాల మార్పుకై కాంగ్రెస్ పార్టీలో సరిత తిరుపతయ్య అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు జిల్లా పరిషత్ చైర్మన్ కాంగ్రెస్ కాలువ కప్పి ఆహ్వానించారుమాచర్ల ప్రకాష్ మాట్లాడుతూ గద్వాల నియోజక వర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై బహుజన బిడ్డను అసెంబ్లీకి పంపించాలని గద్వాలలో సామాజిక మార్పు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలోని గట్టు మండల యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

రైతన్నకు పంటకు నష్టం

నవతెలంగాణ- గట్టు

మండల పరిధిలోని మిట్టదొడ్డి మరియు బల్గేర రోడ్డు దుమ్ముతో కూడిన రోడ్డు ఉంది కావున ఈఈ దుమ్ము రోడ్డు పక్కన ఉన్న పంటకి చాలా నష్టం తెస్తుంది. కాబట్టి ఒక రైతు రోడ్డు పైన దుమ్ము రాకుండా చేయడానికి స్ప్రింకర్స్ ద్వారా నీటిని రోడ్డుకు పెట్టడం జరిగింది ఈ దుస్థితికి తీసుకొచ్చిన నియోజకవర్గ ఎమ్మెల్యే ఈ యొక్క నిర్లక్ష్య కాంట్రాక్టర్ పంట నష్టం కు నష్టపరిహారం ఎమ్మెల్యే భరించాలి ఎందుకంటే నేడున్న ఈ వాతావరణంలో మిరప పంటకు రకరకాల వైరస్లు సోకుతుంటే ఈ దుమ్ము వల్ల ఇంకో వైరస్ చేరినట్టే కాబట్టి రోడ్డు పక్కన ఉన్న చాలా మంది రైతులు తీవ్ర నష్టపోతున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఇలా రోడ్డు వేయకుండా రైతు కన్నీటికి కారణం అవుతారో వాళ్ళ అవగాహనకే వదిలేస్తున్నాం. ఈ రోడ్డు వలన వేసుకున్న పంటను వాహనాలు తిరగడం వల్ల దుమ్ము దుమ్ము ఎక్కువగా అవుతుంది ఆ దుమ్ము వలన పంటలు వేసుకున్న పంటలు నాశనం అవుతున్న ఉద్దేశంతో రోడ్డుపైన దుమ్ము రాకుండా రైతు ఫింగర్లు వేసి పంటను కాపాడుకోవాలని చూస్తున్నారు

ఆరగిద్దలో కృష్ణన్న ప్రచారం



నవతెలంగాణ -గట్టు

మండలంలోని ఆరగిద్ద గ్రామంలో ఇంటింటికి కృష్ణన్న ప్రచారంలో భాగంగా హాజరైన ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డివీరబ్రహ్మం దేవాలయం నందు ఎమ్మెల్యే తనయుడు స్వామివారిని దర్శించుకొని ఇంటింటికి కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చిన ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ ఆరగిద్ద గ్రామానికి ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా గ్రామం అభివృద్ధి కొరకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జె. విజయ్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు,సర్పంచ్ పటేల్ యోగేశ్వరి అశోక్ రెడ్డి ఎంపీటీసీ బోయలక్ష్మి ఉపసర్పంచ్ బొడ్డ శాంతమ్మ, గట్టు మండల సర్పంచులు,ఎంపిటిసిలు,సింగల్ విండో డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గేరా రామకృష్ణ నాయుడు,వెంకటేష్,గడ్డం బసన్న, హనుమంతు, కావలి నరసింహులు, గోపాల్, పురుషోత్తం రెడ్డి, గుడుసబ్,నర్సింహాలు, మధు, వీరేష్, రఫీ, మరియు కార్యకర్తలు,మహిళలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రం లో సీఐటీయూ ఆఫీస్ దగ్గర బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి . నర్మద మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రజలందరికి బతుకమ్మ లలో చివరి రోజైనా సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలను దేశాన్ని రక్షిద్దాం అనే నినాదంతో ఐద్వా మహిళల్లో చైతన్యం కల్పిస్తూనామూ. మహిళా రిజర్వేషన్ బిల్లు సత్వరమే అమలు కొరకు బతకమ్మలు ఆడాలని ఐద్వా పిలుపునిచ్చిందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల స్వేచ్ఛ, స్వాతంత్రాలపై మునుపెన్నడు లేని విధంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఏం మాట్లాడాలి,ఏం మాట్లాడకూడదు,ఏం తినాలి, ఏం తినకూడదు,ఏ బట్ట కట్టాలి, అని బిజెపి నాయకులు శాసిస్తున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం చెబుతూ మహిళలను మోసం చేస్తుందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తో సంబంధం లేకుండా 2024 ఎన్నికల్లోనే మహిళా బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం లో బతుకమ్మ ఆడి- పాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు నర్సమ్మ , యాస్మిన్, రేణుక ఐద్వా సభ్యులు లక్ష్మి దేవి, నర్సమ్మ, జయమ్మ మంజుల, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా : గొంగళ్ల రంజిత్ కుమార్





గట్టు : మండలం ఆరగిద్ద గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొనసాగించిన ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎఫ్బి గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన గొంగళ్ల రంజిత్ కుమార్ కి గ్రామస్తులు పెద్దఎత్తున బ్రహ్మరథం పట్టి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.నడిగడ్డ ప్రాంతంలో బహుజన వాదాన్ని నిలబెట్టాలని ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ పేద వర్గాల తరఫున అభివృద్ధి సంక్షేమం ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నా మని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో బరిలో ఉంటానని నడిగడ్డ ప్రజలు బహుజన నాయకుడికి ఒకసారి అవకాశం ఇస్తే నడిగడ్డ అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని ఈ సందర్భంగా అయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆత్మగౌరవం లేకుండా బంగ్లాల కింద అణచబడ్డ జాతులను మేల్కొల్పడానికి మీ ముందుకు రావడం జరిగిందని అన్నారు.70 సంవత్సరాల నుండి ఒకే కుటుంబానికి అధికారం ఇచ్చినకానీ బంగ్లా పాలకులు ఏమాత్రం కూడా గద్వాల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి నోచుకోలేదు. కావున వచ్చే ఎన్నికల్లో బంగ్లా కుటుంబాన్ని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న,మరియు గ్రామ అధ్యక్షుడు హనుమంతు,కే నరసింహులు,కే మల్దకల్,చిన్న ఈరన్న, నరసింహులు, బాపన్న గారి నర్సింహులు ,రేపల్లె రామకృష్ణ,పాకురన్న,గంగన్న కే మల్దకల్, మగ్గం వీరన్న,బుడ్డ చికెన్,జల్లు రాఘవేంద్ర గ్రామాల,మండల నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు అభిమానులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో చేరిక..

ధరూర్ : నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఈరోజు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌లిసమక్షంలో సమితిలో చేరారు.ఈ సందర్భంగా ఆయన కండువా కప్పి నడిగడ్డ హక్కుల పోరాట సమితిలోకి ఆహ్వానించారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో కె.సర్వేష్, అంజి,దేవేంద్ర, నాగేంద్ర, జగన్నాథ్, మహాదేవ్, నర్సింహులు, వెంకటి, గోపాల్,వెంకటేష్, కిష్టన్న తదితరులు చేరారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. నడిగడ్డలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పేద వర్గాల తరఫున ప్రశ్నించే గొంతుకగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి వేదికగా పోరాటం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో గద్వాల నియోజకవర్గం నుండి వచ్చే ఎన్నికల్లో పోటీలో నిలబడి గద్వాల కోట పైన బహుజన జెండా ఎగురవేద్దామన్నారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు పరశురాముడు,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు,కార్యదర్శి రాము,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్,కార్యదర్శి ఉలిగేపల్లి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారం దిశగా బహుజనులంతా ఐక్యం కావాలి



జోగులాంబ గద్వాల : స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయినప్పటికీ రాజ్యాధికారం, భాగస్వామ్యం బహుజనులకు రాలేదు. అన్ని రంగాలలో జనాభా దామాషా ప్రకారం న్యాయం దక్కలేదు. మైనార్టీ జనాభా అయిన అగ్రకుల పార్టీల వారు బహుజనులను వివిధ రూపాలలోమద్యం, డబ్బు, ఉచితాల, బందుల పేరుతో ప్రలోభాలకు గురిచేస్తూ, మన ఓట్లు వేయించుకొని రాజ్యాన్ని ఏలుతూ అన్ని రంగాలలో అణగద్రొక్కుతున్నారు. దీనికి పరిష్కారం రాజ్యాంగం ప్రకారం ఓటు అనే ఆయుధం ద్వారా బహుజనులకు ఓటు వేసి రాజ్యాధికారం ను చేజిక్కించుకోవడమే. అన్ని పార్టీలు బహుజనులకు వారి జనాభా మేరకు సీట్లు కేటాయించాల్సిందే. కులగణన చేపట్టి అన్ని కులాల, వర్గాల లెక్కలను తేల్చి న్యాయం చేయాలి. బహుజన, రైతు రాజ్యం కొరకు ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలి. సమావేశంలో బహుజన రాజ్య సమితి నాయకులు వాల్మీకి, వినోద్ కుమార్, కోళ్ల ఉస్సేన్, శివ, డాక్టర్ ప్రేమ్ కుమార్, సీసాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నవరాత్రులు ఉత్సవాలు



నవతెలంగాణ గట్టు

మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అంబా భవాని ఆలయంలోని ఆదివారం అంబా భవాని ఆలయం కమిటీ ఆధ్వర్యంలో 8వ రోజు నవరాత్రులు సందర్భంగా ఆశ్వయుజ శుద్ధ అష్టమి పూజను పూరీలతో ప్రత్యేక పూజ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రమంలోని గ్రామ మహిళలు గ్రామ పెద్దలు యువకులు ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శించిన ఎంపీపీ



నవతెలంగాణ గట్టు

మండలం వాయిలకుంట తండానికి చెందిన కేతావత్ వెంకటేష్ నాయక్ విద్యుత్ గతానికి మరణించారు పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సర్పంచ్ తిమ్మప్ప, బసప్ప,గోపాల్, మున్య నాయక్, జయరామ్ గౌడ్,హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే ఆర్డీఎస్ నీళ్ల పేరుతో రాజకీయం : బీఎస్పీ



నవ తెలంగాణ-అలంపూర్

ఓట్ల కోసమే ఆర్డీఎస్ పేరుతో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి రాజకీయాలు చేస్తున్నారని బీఎస్పీ నాయకులు మహేష్ విమర్శించారు. ఆదివారం అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇమాంపూర్ సమీపంలో ఉన్న ఆర్డీఎస్ కాలువను, ఎండిపోయిన పంట పొలాలను బీఎస్పీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ వర్షాలు పడక పంటలు ఎండిపోతున్న పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు కేవలం ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతు కష్టాలు, కాలువలకు నీళ్ల గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. గత నెల రోజుల క్రితం ఆర్డీఎస్ కు నీళ్ల తీసుకువచ్చి ఉంటే పంటలు అంటే పరిస్థితి ఉండేది కాదన్నారు. అలంపూర్ నియోజకవర్గం లో పంటలు ఎండిపోయి, కనీసం పెట్టుబడి డబ్బులు కూడా చేతికి రాకపోవడంతో ఎంతో మంది రైతులు నష్టపోయారన్నారు. ఎన్నికలు రావడంతో రైతుల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారన్నారు. నీళ్ల పారే చోటకు వెళ్లి ఫోటోలకు పోజులు ఇస్తున్నారని, ఎండిన పంటలను ఎందుకు పరిశీలించలేదన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఎకరాకు నీరు అందాలి అంటే బీఎస్పీ పార్టీకి ఓటు వేసి అలంపూర్ నియోజకవర్గం నుంచి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల అధ్యక్షులు సురేష్, మండల కన్వీనర్ నాగరాజు ఉన్నారు.

ఎంపీపీ విజయ్ కుమార్ కి ఘన సన్మానం



నవతెలంగాణ గట్టు

మండలం ఆలూరు గ్రామానికి చెందిన వలస కూలి అయిన కలుగేరి గోపి కూతురు జ్యోతి గట్టు గురుకుల పాఠశాలలో సీటు కావాలని అడిగిన జ్యోతికి గట్టు మండల ఎంపీపీ జె విజయ్ కుమార్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారం తో గురుకుల పాఠశాల లో సీటు ఇప్పించాడు. ఆలూరు గ్రామానికి వచ్చిన ఎంపీపీ విజయ్ కుమార్ ని కలుగేరి జ్యోతి కుటుంబ సభ్యులు ఆలూరు గ్రామం లో శాలువా పులమలతోని సన్మానించారు కృతజ్ఞతలు తెలిపారు జీవితాంతం మీకు రుణపడి ఉంటానని విద్యార్థి తల్లిదండ్రులు తెలియజేశారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగుతానని విద్యార్థి తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవ తెలంగాణ నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 2011-2012 పూర్వ విద్యార్థులు ఒక్కటై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నెమరువేస్తూ తమ యొక్క జీవిత విషయాలు ఒకరినొకరు చర్చించుకున్నారు. ఒకరినొకరు సంతోషం వెల్లిబుచ్చుతూ ఆజా బచ్ పన్ ఫిర్ ఏక్ బార్ అంటూ సంతోషం వెలిబుచ్చారు. నాటి గుర్తులు నెమరువేస్తూ తాము చదివిన పాఠశాలలో కలిసి బతుకమ్మ సంబరాలు చేసినందుకు సంతోషం వ్యక్తపరిచారు.

నత్త నడకన పైప్ లైన్ లీకేజీ పనులు

• స్పందించిన మున్సిపల్ అధికారులు



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నంబర్ 24లో మిషన్ భగీరథ పైప్ లీకేజీ కావడంతో నీరు వృథాగా పోవుచున్నదని నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించి ఆదివారం మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు పూర్తి చేశారు. లీకేజీ పనులు పూర్తి చేసినందుకు వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పైపుల పై మట్టి ఉండడంతో వాహనాలు రాకపోకలతో గుంతలు ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి మట్టిపై సిమెంట్ వేస్తే బాగుంటుందని ప్రజలు కోరుచున్నారు.

గొంగళ్ల రంజిత్ కుమార్ ఇంటింటి ప్రచారం

నవతెలంగణ- ధరూర్

ధరూర్ మండలంలోని ఎములోనిపల్లి మరియు పెద్దపాడు గ్రామాల్లో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుండి సింహం గుర్తు ద్వారా పోటీ చేస్తామని ఈ సందర్భంగా గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరేయటానికి ప్రతి ఒక్కరూ పూర్తి మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు : ఎస్సై నందికర్



నవతెలంగాణ- గట్టు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పండుగ విజయ దశమి దసరా అని ఎస్సై నందికర్ అన్నారు. మండల ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం తన కార్యాలయం నుండి ఎస్సై మాట్లాడుతూ ఈ దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగను జరుపుకోవాలన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో బాగుండాలని కోరుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు.